

(గొలుసుకథ-5)

'ప్రణవి'

''క్షమించండి! ఇది దొంగతనం కాదు! జగన్నాటకం! భక్తితో, సాహసోపేతమైన నాటకం ఆడాను!'' అంటూ చేతి కట్లు విప్పబడ్డ 'శర్మ' స్వామీజీ పాదాలు తాకాడు.

భాస్కర్, రామకృష్ణ వెంకోజీ, వారి చుట్టూ వున్న నవయువతరం విచిత్రంగా చూచారు. రామయ్య మాస్టారుకి యేమీ అంతుపట్టలేదు.

''మా భాస్కరు, యీ వూళ్ళోనియువత మన పూజా విధానం, మంత్రాలు నిరుపయోగమైనవని, దండుగ పనులని తీర్మానించారు. ఈ ఆధునికులకి తమ అభిప్రాయం సరైనది కాదని నిరూపించడానికి, నేనీ నాటకమాడాను'' శర్మ చెబుతున్నాడు.

''ఒరేయ్! నాకు ఆడవాళ్ళు నగలూ, మగవాళ్ళు డబ్బులివ్వాలి చంపుతా! అని యెవరైనా అంటే, వీడెవడో పిచ్చాడు అనుకుంటాం! మన దారిన మనం పోతాం... కానీ, అదే వ్యక్తి ఒక ఆయుధాన్ని పట్టుకొని, అవే మాటలన్నాడనుకోండి! అప్పుడు గజగజా వణు కుతూ మారుమాటాడకుండా అడిగినంత యిచ్చు కుంటాం ఇప్పుడు మీరంతా చేసినట్టు యేవం టారు!'' అడిగాడు.

''అంతే కదా మరి!'' మాస్టారన్నారు.

''అంటే మాటలు చెప్పే సమయంలో ఆయుధాన్ని చూపించడం అనే విధానాన్ని అనుసరించాలి! అలాగే దేముడిని ధ్యానించే సమయంలో రెండు చేతులు చేర్చి 'నమస్కరించడం' అనే విధానాన్ని అనుసరిస్తే, ఆ చేతుల మధ్యనున్న వినయాన్ని చూచి, ప్రసన్నుడై,

దేముడు, నీ మొరాలకిస్తాడు! కనుక, మనం చేతులు చేర్చి నమస్కరించాలి భాస్కర్!'' అంటూ భాస్కర్ వంక చూచాడు.

"థాంక్యూ!'' భాస్కర్ పెదాలు విచ్చుకున్నాయి.

"ఇకపోతే, మంత్రాలు తంత్రాలు గురించి! నేనొక తెలుగు మంత్రం చెబుతా వినండి...... రామయ్య పంతులు శ్రీరాముడు-రామయ్య పంతులు ధర్మాత్ముడు- రామయ్య పంతులు పుణ్యాత్ముడు-రామయ్య పంతులు వీరాధి వీరుడు......శూరాధి శూరుడు......భక్త శిఖా మణి! కలియుగ దైవం!......'' అంటూండగా, రామయ్య మాస్టరి ముఖంలో కోటి సూర్యుల వెలుగు కనిపించింది.

"శర్మా! యేమిటిదంతా''? వారించబోయారు.

"మంత్రం మాస్టరూ! శక్తిని అక్షరాల్లో బంధించి ప్రయోగించడం! అల్లాగే యింకో తెలుగు మంత్రం చెబుతా వినండి!......భాస్కర్ మూర్ఖుడు!-భాస్కర్ దొంగ!... భాస్కర్ చవట......లంచగొండి..... ద్రోహి......ముండల మూకోరు......పనికి మాలిన వెధవ......పిసినారి...... చుప్పనాతి......కుక్క... ..పంది!......'' అంటూండగా భాస్కర్ ముఖం వివర్ణమైంది. ఇక భరించలేక పోయాడు.

"యూ షటప్!......'' విరాగ్గా అన్నాడు భాస్కర్.

అక్కడ చేరిన యువతరం వంక చూచి, చిన్నగా నవ్వాడు శర్మ! "ఇప్పుడర్థమైందా మీ అందరికీ! మంత్రాల్లో శక్తి బంధించబడి వుంది! ఒక మంత్రం వల్లిస్తే మాస్టారు ప్రసన్నులయ్యారు! ఇంకో మంత్రం ఉచ్చరిస్తే భాస్కర్ ఉగ్రుడయ్యాడు! మిడిమిడి జ్ఞానంతో పుక్కిట పురాణాలని తీసెయ్యడం అభ్యుదయం కాదు! వాట్ భాస్కర్?'' మళ్ళీ అడిగాడు శర్మ!

భాస్కర్ కళ్ళు ఆమోదాన్ని తెలిపాయి. స్వామీజీ శర్మని, తదితరులని ఆశీర్వదించారు.

కార్యక్రమానికి అంతరాయం కల్గించినందుకు శర్మ క్షమార్పణలు కోరుకున్నాక, అంతా మాస్టారింటికి సాగిపోయారు.

## ఆధునిక కవితా దార్శనిక రిషి

ఒక పావొచ్చింది
నాల్కతో చూచి వెళ్లింది
వొచ్చివెళ్లారా లేదా
మా విష్ణుమూర్తి అని ప్రశ్నించి

బెంబేలెత్తి పోయారు
తల్లీ పిల్లా
వొవ్వారొచ్చారని
లెంపలేసుకున్నారు

ఆత్మలో దణ్ణాలు పెట్టుకున్నారు
పుట్టలో పాలు పోసుకున్నారు

ఆచార్య రోణంకి అప్పటికే
వొచ్చివున్నారు మా ఇంట్లో

ఆదాం ఈవులం మిగిలాం
మొగుడూ పెళ్లాలం
పావొచ్చి వెళ్లిపోయింది
బుగ్గల యాపిళ్లు కొరుక్కుతిన్నాం

—మో

** ** **

అంతా భోజనాలు చేసి పడుకున్నారు. ప్రయాణ బడలిక వల్ల వెంటనే నిద్రపోయారు.

కానీ, రామకృష్ణకి మాత్రం నిద్ర పట్టక, లేచి చావిట్లో కొచ్చాడు. అప్పుడే పనులన్నీ పూర్తి చేసిన పాలేరు చుట్ట వెలిగించాడు. రామకృష్ణని చూచి ఆర్పబోయాడు. అతనిని వారించి,అలా బయటికెళ్దాం రమ్మన్నాడు. ఇద్దరూ కలిసి పొలాల కేసి సాగారు వెన్నెట్లో

రామకృష్ణ దారిలో తాను చూచిన మర్రిచెట్టుని గురించి అడిగాడు. దానికి పందేళ్ళపైబడిన వయస్సని అక్కడ దెయ్యాలు లేవన్నాడు.

"నిన్నటి వరకు నువ్వు చెప్పింది నిజమే! కానీ, యీరోజు దాని మీద దెయ్యాలున్నాయి! నేను కళ్ళారా చూశాను!'' గట్టిగా చెప్పాడు కానీ, పాలేరు నమ్మలేదు.

చూపిస్తారమ్మని అటువైపు తీసుకెళ్ళాడు. అది తెల్ల దెయ్యమని దానికి పెద్ద కబంధహస్త ముంటుందని, మనిషిని చూస్తే అది 'రా రా' అని పిలుస్తుందని చెప్పాడు. మనిషిని పట్టి రక్తం తాగేస్తుందన్నాడు.

ఆ మాటలు వింటూ, తదేక దీక్షతో చెట్టుకేసి చూస్తున్నాడు పాలేరు. "అదో! కబంద హస్తం! అదో ఆ చిటారు కొమ్మ దగ్గర చూడు! రా రమ్మంటుంది బాబోయ్'' పాలేరుని గట్టిగా పట్టుకున్నాడు రామకృష్ణ!

"అమ్మో! పిలుత్తుందండీ! పారిపోదాం పరిగెయ్యండి!'' అని, అతనిని విడిపించుకొని, పాలేరు, అతని వెనుక రామకృష్ణ పరుగుపెట్టారు. వళ్ళంతా చెమట క్రమ్మింది. గుండెల్లో గుర్రాలు పరిగెత్తాయి.

రాములవారి పెళ్ళి వైభవం జరుగుతూండగా ఆ వూరి యువ బృందం భాస్కర్ గ్రూపు దగ్గర చేరింది. పాలేరు చెప్పిన దెయ్యపు వృత్తాంతం అడిగారు.

అది రామకృష్ణ పిచ్చి వాగుడని, కొన్ని పందల పక్షులు నివసించే ఆ చెట్టు మీద దెయ్యాలుండ వన్నాడు భాస్కర్.


మన కళ్ళని మనమే నమ్మలేక పోతే, మనంత పిచ్చివారు యెక్కడా వుండరని, క్రితపు రాత్రి తానూ, పాలేరు చూచిన దెయ్యాన్ని గురించి వివరించాడు. రాత్రి పన్నెండు దాటిన తరువాత అటుగా వచ్చిన వారిని తన కబంధ హస్తం చేత పట్టి రక్తంతాగకపోతే, తన చెవ్వు తెగకోయించుకుంటానన్నాడు.

తెలివితక్కువ వాళ్ళు, పిరికి వాళ్ళు దెయ్యాలుంటాయని భయపడతారని, నిజానికి దెయ్యాలు లేవని, యెప్పుడు వెళ్ళమన్నాసరే, తాను వంటరిగా వెళ్తానని ఛాలెంజి చేశాడు భాస్కర్. అతనిని బలపరిచారు అభ్యుదయ వాదులు. నోరు మెదపలేక పోయాడు రామకృష్ణ. జాలిగా చూసారు శర్మ, వెంకోజీలు!

** ** **

ఆ రాత్రి రెండు సినిమాలు చూసారు అభ్యుదయ వాదులైన ముగ్గురు మిత్రులు. వంటిగంట దాటిం ది. పైగా చూచింది 'ఎగ్జార్సిస్ట్' అనే ఇంగ్లీషు సినిమా! దెయ్యాల మర్రి మాట గుర్తుకొచ్చింది. భయపడ్డారు యిద్దరు.

"ఎందుకైనా మంచిది! ఈ రాత్రికి మా అన్నయ్య గారింట్లో పడుకొని, రేపొద్దునే రాజుపాలెం పోదాం'' సలహా యిచ్చాడు ఒక వ్యక్తి. దాన్ని బలపరిచాడు మరొకడు. కానీ, వ్యతిరేకించాడు మూడోవాడు.



"నేను మీలా పిరికి వాణ్ణి కాదు! తెలివి తక్కువ దవటనీ కాదు! దమ్ముంటే నాతో రండి!" అన్నాడు.

వారంగీకరించ లేదు చివరికి మూడో వాడికి ఆఖరి సారిగా చెప్పారు- ఆ దెయ్యం యెలా పిల్చేది, యెలా రక్తం పీల్చి చంపేదీ!

ఎన్ని చెప్పినా అతను వినలేదు. ఒంటరిగా, ఆ అర్థరాత్రి సమయాన రాజపాలెం బయ. ల్దేరాడు. 'పయనించే ఓ చిలుకా!' బిగ్గరగా పాడుకుంటూ వెళ్తున్నాడు.

అతని చూపులు చెట్టు మీదే వున్నాయి. అంతలో రాయి తగిలి బిళ్ళ బీటుగా పడిపోయాడు. అతని కాలు జివ్వు మంది. రాయి తగిలి పెదిమ చిట్లి రక్తం చిమ్మింది. 'ఆ దెయ్యం రక్తం పీల్చుతుంది' అనే మాటలు స్ఫురణకు వచ్చి తలెత్తి పైకి చూచాడు.

మర్రి చెట్టుపైన పొడవుగా ఒక తెల్లటి హస్తం 'రా!రా' అని పిలుస్తూంది! 'అమ్మా!' అని కేకపెట్టి, నేలకొరిగాడు.

** ** **



ఆకాశవాణి విజయవాడ కేంద్రం నిర్వహించిన యువజనోత్సవంలో ఒక దృశ్యం

క్రమేపీ మర్రి చెట్టుకి దగ్గరవుతున్నాడు. అతని గుండెల్లో యెక్కడో ఆ దెయ్యాన్ని గురించిన మాటలు వినిపిస్తున్నాయి. గుండె దిటవు చేసుకుంటున్నాడు. అయినా అవి ప్రతిధ్వనిస్తున్నాయి.

వేకువనే పొలమెళ్తున్న రైతులు, మర్రిచెట్టు సమీపాన పడివున్న యువకుడ్ని చూచి, గోలపెడుతూ ఊరికి చేర్చారు. అతనికి జ్వరం మండిపోతోంది. ఇంకా స్పృహ రాలేదు.

డాక్టరుని పిలిపించారు. ఇంజక్షన్ యిచ్చాక స్పృహ వచ్చింది. భయపడుతున్నాడు. అమ్మనీ, నాన్ననీ పక్కన కూర్చోమంటున్నాడు. ఆ దెయ్యం తనని రమ్మంటుందనీ, తాను వెళ్ళననీ యేడుస్తున్నాడు.

క్షణంలో యీ వార్త వూరంతా ప్రాకిపోయింది. మర్రిచెట్టు మీదికి దెయ్యాలు చేరాయని బుజావై పోయింది. భాస్కర్ రామకృష్ణ తదితరులు వచ్చి, అతనిని చూచారు. తల్లి దండ్రులకి ధైర్యం చెప్పారు.

చివరికి, వూరి పెద్దలకి, ఆ దెయ్యాల మర్రిని వెంటనే నరికెయ్యమని, లేకపోతే, యింకెన్నో ప్రాణాలు బలి అవుతాయని హెచ్చరించాడు రామకృష్ణ.

మూడవరోజు సీతారాముల కళ్యాణం అయ్యేసరికి, వందేళ్ళ దెయ్యాల మర్రిని సమూలంగా నేల కూల్చారు గ్రామస్థులు. పడిన చెట్టును, రోడ్డు పక్కకు లాగి, రోడ్డుకు శాశ్వతంగా అడ్డుతొలగించారు.

తిరుగు ప్రయాణంలో భాస్కర్ బృందం కూలిన ఆ మర్రి చెట్టు వద్ద కొంచెంసేపు ఆగి పరిశీలించింది. తర్వాత, అంతా మౌనంగా కారెక్కారు. ఎన్నో గూళ్ళు కూలిపోయాయని భాస్కర్ ముఖంలో బాధ గోచరించింది. రోడ్డు ప్రమాదాల బాధ తొలిగిందనే తృప్తి రామకృష్ణ ముఖంలో ద్యోతకమైంది "మూఢ నమ్మకాన్ని సమూలంగా త్రుంచి వేశారు!" అన్నాడు.

"అసలీ చెట్టు మీదికి దెయ్యం యెలా చేరిందో మీరెవరన్నా చెప్పగలరా?" రామకృష్ణ అడిగాడు అంతా వింతగా చూశారు అతని కేసి!

"చాలా సింపుల్!" ప్రారంభసూచకంగా అన్నాడు. కారుస్పీడందుకుంది.

పై వారం

